GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
T MEDIA
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : మంగళవారం- ఫిబ్రవరి 06-2024 పేజీలు : 3

## బీసీ సంక్షేమానికి రూ.20వేల కోట్లు కేటాయించండి

- భట్టికి కవిత లేఖ



**టీ మీడియా, ఫిబ్రవరి 5, హైదరాబాద్ :**

తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సోమవారం లేఖ రాశారు. బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి రూ.20వేల కోట్లు కేటాయించాలని కోరారు. బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆ లేఖలో పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ చేర్చిందని గుర్తు చేశారు. అలాగే బీసీ సంక్షేమానికి రానున్న అయిదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. ఎంబీసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కూడా కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో రూ.50 కోట్ల వ్యయంతో ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్యత భవనాలను నిర్మిస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసిందన్నారు. బీసీల సంక్షేమం కోసం రాబోవు ఆర్థిక సంవత్సరానికిగానూ బడ్జెట్‌లో 20 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు. ఈ మేరకు నిధులు కేటాయిస్తే కాంగ్రెస్ ఇచ్చిన హామీ నెరవేర్చినట్లు అవుతుందన్నారు. బీసీల అభివృద్ధికి ఈ నిధులు దోహదపడతాయన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పని చేయాలన్నారు. అందుకు బీసీలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## సిసోడియాకు ఊరట

**టి మీడియా, ఫిబ్రవరి 5,న్యూఢిల్లీ :**

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఆప్ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను గతేడాది మార్చిలో ఇడి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. దాదాపు ఆయన ఈ కేసులో అరెస్టయి ఏడాది కావస్తోంది. ఈ నేపథ్యంలో అనారోగ్యంతో ఉన్న తన భార్యను, వైద్యులను కలవడానికి ఢిల్లీ రూస్ అవెన్యూ కోర్టు సోమవారం అనుమతించింది. అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్యను వారానికోకసారి కలిసేందుకు కస్టడీ పెరోల్‌కు కోర్టు అనుమతించాలని కోరుతూ సిసోడియా దరఖాస్తు దాఖలు చేశారు. ఈ దరఖాస్తుపై రూస్ అవెన్యూ కోర్టులోని ప్రత్యేక న్యాయమూర్తి ఎంకె నాగ్‌పాల్ ఫిబ్రవరి 2న ఇడి (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్)కి నోటీసు జారీ చేశారు. ఈమేరకు కస్టడీ పెరోల్‌పై అనారోగ్యంతో ఉన్న తన భార్యను వారానికొకసారి కలిసేందుకు రూస్ అవెన్యూ కోర్టు సోమవారం అనుమతించింది. దీంతో సిసోడియాకు ఊరట లభించింది. ఇక గతేడాది నవంబర్ 10న (దీపావళి) కస్టడీ పెరోల్ మీద తన భార్యను కలిసేందుకు సిసోడియాకు కోర్టు అనుమతించింది.లిక్కర్ స్కామ్ కేసులో సిసోడియా 622 కోట్ల రూపాయల మేర ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని ఇడి ఆరోపించింది. ఆయనను గతేడాది మార్చి 9వ తేదీన ఇడి అరెస్టు చేసింది.

## రాజకీయ ప్రచారానికి పిల్లలను దూరంగా ఉంచాలి

- కేంద్ర ఎన్నికల సంఘం





**టీ మీడియా, ఫిబ్రవరి 5, న్యూఢిల్లీ:**

కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం కీలక ప్రకటన జారీ చేసింది. రాజకీయ పార్టీలకు ఈసీ వార్నింగ్ ఇచ్చింది. రాజకీయ ప్రచారం కోసం పార్టీలు కానీ అభ్యర్థులు కానీ చిన్న పిల్లలను వాడకూడదని ఈసీ పేర్కొన్నది. ర్యాలీలు, ప్రచారం, ప్రకటనల్లో పిల్లలను దూరంగా ఉంచాలని ఈసీ తన ప్రకటనలో వెల్లడించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈసీ ఈ ప్రకటన విడుదల చేసినట్లు తెలుస్తోంది. పోస్టర్లు, పాంప్లెట్ల పంపిణీ కానీ, నినాదాలు చేయడానికి కూడా పిల్లలను వాడకూడదని ఈసీ తెలిపింది. ర్యాలీల సమయంలో తమతో పాటు చిన్న పిల్లలను తీసుకువెళ్లరాదు అని పేర్కొన్నది. ఈ నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈసీ వెల్లడించింది.

# ఫ్యామిలీ ప్యాకేజీ..!

## ఎంపీ టికెట్ల కోసం కాంగ్రెస్‌లో పోటాపోటీ..

- అధిష్టానం నిర్ణయమేంటి..?



**టీ మీడియా, ఫిబ్రవరి 5, హైదరాబాద్ :**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీలో రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. ఎంపీ సీట్ల కోసం పలు కుటుంబాలు పోటీ పడుతుండటం.. కొందరు ఆశావహులు ఆయా సీట్లను ఆశిస్తుండటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే రాజకీయాలలో ఉన్న ఆ నేతలకు తమ బంధువర్గం నుంచి కొత్తతరం నేతలను రంగంలోకి దింపే ప్రయత్నం చేస్తున్నారు.. ఒకటి రెండు కుటుంబాల నుంచి నేతలు దరఖాస్తు చేయడంతో మిగతా నేతలు కూడా తమవారికి టికెట్ ఇవ్వాలని పట్టు బడుతున్నారు.. ఈ లిస్ట్‌లో కొత్త నేతలతో పాటు తలపండిన నేతలు కూడా ఉన్నారు.ఖమ్మం ఎంపీ టిక్కెట్ కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని దరఖాస్తు చేసుకున్నారు. తనకే టిక్కెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ్ముడు ప్రసాద్ రెడ్డి కూడా ఖమ్మం ఎంపీ టిక్కెట్ కోసం దరఖాస్తు చేసారు. ఇలా ఇద్దరు మంత్రుల కుటుంబాల నుంచి ఓకే టిక్కెట్ కోసం పోటీ పడుతుండటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది.మరో నేత జానారెడ్డి కుమారుడు రణవీర్ రెడ్డి కూడా నల్లగొండ ఎంపీ టిక్కెట్ కోసం దరఖాస్తు చేసారు. జానారెడ్డి రెండో కుమారుడు నాగార్జున సాగర్ ఎమ్మెల్యేగా ఉన్నారు.. కాగా ఇదే టిక్కెట్‌ను కోమటిరెడ్డి ఫ్యామిలీ కూడా అడుగుతుందట.. టిక్కెట్‌కు ఓకే చెప్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లేదంటే తమ కుటుంబం నుంచే మరోనేతను దింపుతామని చెప్తున్నారని పార్టీలో చర్చ జరుగుతోంది. కోమటిరెడ్డి కుటుంబం నుంచి వెంకట్‌రెడ్డి మంత్రిగా.. రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రస్తుతం ఉన్నారు. ఇక మరోనేత భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కూతురు కీర్తిరెడ్డి కూడా భువనగిరి ఎంపీ టిక్కెట్ ఆశిస్తున్నారు.. ఇప్పటికే గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్న కీర్తి రెడ్డి టిక్కెట్‌పై ఆశలు పెట్టుకున్నారు.మల్కాజ్‌గిరి టిక్కెట్ కోసం మైనంపల్లి హన్మంతరావు దరఖాస్తు చేసుకోగా మైనంపల్లి కొడుకు ప్రస్తుతం మెదక్ ఎమ్మెల్యేగా ఉన్నారు. నాగర్ కర్నూలు ఎంపీ టిక్కెట్ కోసం మల్లు రవి దరఖాస్తు చేసుకున్నారు. మల్లు రవి బ్రదరే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సికింద్రాబాద్ టిక్కెట్ కోసం అనీల్ యాదవ్ దరఖాస్తు చేసుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అనీల్ తండ్రి అంజన్ ముషీరాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మరోమంత్రి దామోదర రాజనర్సింహ కూతురు త్రిష మెదక్ టికెట్ ఆశిస్తుండగా.. జగ్గారెడ్డి కూతురు జయారెడ్డి కూడా ఆ టిక్కెట్‌నే ఆశిస్తున్నారని సమాచారం.. అయితే, ఈ ఇద్దరు నేతలు దరఖాస్తు చేయలేదు.. కానీ టిక్కెట్ మాత్రం అడుగుతున్నారని గాంధీ భవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.అయితే కేసీఆర్‌ను కుటుంబ పాలన అని విమర్శించిన కాంగ్రెస్ ఇప్పుడు అదే కుటుంబ పాలన దిశగా వెళ్తుందా.. అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు ఆ పార్టీ నేతలు. ప్రస్తుతం పార్టీలో పదవులు అనుభవిస్తున్న నేతలే.. వారి కుటుంబసభ్యుల కోసం టిక్కెట్లు అడగడం అనేక విమర్శలకు దారితీస్తోంది.. అయితే, అధిష్టానం నిర్ణయం ఎలా ఉంటుందనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## మా పాలనను వెయ్యేళ్లు గుర్తుంచుకుంటారు

- ప్రజల హృదయాలే ముఖ్యం
- ప్రధానమంత్రి నరేంద్రమోదీ



**టీ మీడియా, ఫిబ్రవరి 5,హైదరాబాద్:**

మా పాలనను వెయ్యేళ్లు గుర్తుంచుకుంటారు.. మూడోసారి అధికారంలోకి వచ్చాక ఇంకా మరిన్ని సంచలన నిర్ణయాలు తీసుకుంటాం.. వందరోజుల్లో మా ప్రభుత్వం మరోసారి ఏర్పడబోతుంది.. ఎన్డీయే తప్పకుండా 400 సీట్లు గెలుస్తుంది.. బీజేపీకి 370 సీట్లు వస్తాయి.. అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రధాని మోదీ సోమవారం మాట్లాడారు. ఈ సందర్భంగా విపక్షాలపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. దేశాన్ని విభజించడమే విపక్షాల లక్ష్యమంటూ మోదీ సెటైర్లు వేశారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ విపక్షాలు అదే స్థానంలో ఉండాలని తీర్మానించుకున్నాయి.. అందుకు విపక్షాలకు ధన్యవాదాలు అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. కొంత మంది లోక్‌సభ సీటును మార్చుకున్నారు.. ఈసారి వాళ్లు రాజ్యసభకు వచ్చే ఆలోచనలో ఉన్నారన్నారు. బీజేపీపై పోటీకి విపక్ష నేతలు వణికిపోతున్నారని.. దొడ్డిదారిన రాజ్యసభకు వచ్చే ప్రయత్నాలుచేస్తున్నారన్నారు. దేశంలో నాలుగు వ్యవస్థలు పటిష్టంగా ఉన్నప్పుడే.. ప్రజాస్వామ్యం విరాజిల్లుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశాన్ని విభజించడమే విపక్షాల లక్ష్యమని.. ప్రజలు మీకు బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదన్నారు. వారి ఆలోచనా తీరును దేశం గమనిస్తోందని.. విపక్షాల ఈ దుస్థితికి కాంగ్రెస్ పార్టీనే కారణమంటూ విమర్శించారు. తోటి విపక్షాలను కాంగ్రెస్ ఎదగనీయడం లేదని.. వారి బద్ధకాన్ని చూస్తుంటే జాలేస్తుందన్నారు.కాంగ్రెస్ ఆలోచనా విధానం దేశానికి చాలా నష్టమంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నా.. వారి తీరు మారలేదన్నారు. కూటమి నేతల్లో ఒకరిపై ఒకరికి గౌరవం లేదన్నారు. తమకు ఓట్లు కాదని.. ప్రజల హృదయాలే ముఖ్యమంటూ మోదీ పేర్కొన్నారు.

## వచ్చే ఏడాది నుండి ఐబీ విధానం వస్తుంది

- విద్యార్థులకు 9, 52, 925 ట్యాబ్‌లు పంపిణీ
- ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం దిశగాఆరోగ్య సురక్ష
- గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

**టీ మీడియా, ఫిబ్రవరి 5,అమరావతి :**

ఎపి విద్యా విధానంలో వచ్చే ఏడాది నుండి ఐబీ విధానం అమల్లోకి వస్తుందని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రకటించారు. ఎపి అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ %ాా% మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా బోధన అందిస్తున్నామని అన్నారు. 8,9 తరగతుల విద్యార్థులకు 9, 52, 925 ట్యాబ్‌లు పంపిణీ చేశామని తెలిపారు. వచ్చే ఏడాది జూన్ నుంచి 1వ తరగతి నుంచి ఐబీ విధానం అమల్లోకి వస్తుందని ప్రకటించారు. ప్రతి ఏటా ఒక తరగతికి ఐబీ విధానం పెంచుకుంటూ వెళుతున్నామన్నారు. విదేశాల్లో చదువుకునే విద్యార్థుల కోసం విదేశీ విద్యాదీవెన పథకం అమలు చేస్తున్నామన్నారు. అత్యున్నత విద్యాసంస్థల్లో గుర్తించిన 21 ఫ్యాక్టరీలలో ఏ విభాగంలోనేనా విదేశీ విద్యను అభ్యసించవచ్చునని చెప్పారు. ఇందుకోసం రూ.



1.25 కోట్లు వరకు మొత్తం ఫీజులు రీయింబర్స్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ కఅషితో స్కూళ్లలో డ్రాప్‌ఔట్‌లు గణనీయంగా తగ్గాయని తెలిపారు. ఉన్నత విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. 26.98 లక్షల మంది విద్యార్థులకు రూ. 11.901 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తున్నామన్నారు. 1 నుంచి 10 తరగతి వరకు జగనన్న గోరుముద్ద అమలు చేస్తున్నామన్నారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకూ గోరుముద్దకు రూ. 4,417 కోట్లు ఖర్చు చేశామని గవర్నర్ తెలిపారు. జగనన్న గోరుముద్ద కోసం ఏటా రూ. 1, 910 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. జగనన్న విద్యాకానుక కోసం ఇప్పటివరకూ రూ. 3, 367 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. విద్యాసంస్కరణల్లో డిజిటల్ లెర్నింగ్ కీలకమైనదని చెప్పారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం దిశగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంవైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కోసం రూ.4,969.05 కోట్లు ఖర్చు చేశామన్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా రూ. 14, 129 కోట్లు పంపిణీ చేశామని తెలిపారు. వైఎస్సార్ కాపునేస్త కింద రూ. 2, 029 కోట్లు జమ చేశామన్నారు. వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా ఏడాదికి రూ. 15 వేలు అందిస్తున్నామన్నారు. ఐదేళ్లలో రూ. 75 వేలు అందిస్తున్నామని తెలిపారు. 3, 57, 844 మంది అర్హుల ఖాతాల్లో రూ. 2,029 కోట్లు జమ చేశామన్నారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం కింద రూ. 1,257.04 కోట్లు జమ చేశామని చెప్పారు. మహిళా సాధికారత, శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక కృషి కేంద్రీకరించామని

మిగతా 2 లో

## తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కూలడం ఖాయం

- వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 5,అమరావతి :**

రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీకి కాంగ్రెస్ తీవ్ర అన్యాయం చేసిందంటూ పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్యాయంగా విభజించారంటూ రాజ్యసభ సాక్షిగా వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసినా 10 ఏళ్లు అధికారం దక్కలేదన్నారు. పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ త్వరలో కూలడం ఖాయమంటూ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.కుటుంబాలను చీల్చడం కాంగ్రెస్‌కు అలవాటని అన్నారు. దేశంలో అతిత్వరలో కాంగ్రెస్ కనుమరుగవుతుందంటూ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఏపీలో కాంగ్రెస్ ఉనికి లేకుండా పోయిందన్నారు. గత ఎన్నికల్లో నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయన్నారు. 2029లో కూడా తాను ఎంపీగా ఉంటానని పేర్కొన్న విజయసాయిరెడ్డి.. 2029లో కాంగ్రెస్‌కు ఒక్క ఎంపీ కూడా ఉండరు.. ఇది తన ఛాలెంజ్ అంటూ పేర్కొన్నారు.పార్లమెంట్ లో విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారాయి. దీనిపై కాంగ్రెస్ నేతలు ఏ విధంగా స్పందిస్తారనేది.. హాట్ టాపిక్ గా మారింది.వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి వైసీపీ, కాంగ్రెస్ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ క్రమంలోనే.. విజయసాయిరెడ్డి రాజ్యసభలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడటం చర్చనీయాంశమైంది.

## ఎన్నికల్లో రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు గెలవాలి

- రైతులకు ఏడాదికి రూ. 20 వేలు
- 2 సెంట్ల ఇంటి స్థలం
- మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 3 గ్యాస్ సిలిండర్లు ఫ్రీ
- టీడీపీ అధినేత చంద్రబాబు



**టీ మీడియా, ఫిబ్రవరి 5, ఏలూరు :**

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు గెలవాలని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం చేసే బాధ్యత తమదేనని చంద్రబాబు చెప్పారు. మాడుగులలో నిర్వహించిన 'రా.. కదలి రా' సభలో ఆయన మాట్లాడారు. బటన్ నొక్కుతున్నానని సీఎం జగన్ గొప్పలు చెబుతున్నారన్నారు. "బటన్ నొక్కుడు కాదు.. నీ బొక్కుడు సంగతేంటి?" అని ప్రశ్నించారు. ఆయన పుణ్యం వల్లే చెత్తపన్ను వచ్చిందని ఎద్దేవా చేశారు. వైసీపీని బంగాళాఖాతంలో కలపాలని చెప్పారు. సైకో పాలన అంతం చేస్తే తప్ప మనకు భవిష్యత్తు లేదని అన్నారు. విశాఖను క్రైమ్ సిటీగా, గంజాయి కేంద్రంగా మార్చేశారని విమర్శించారు. తన సొంత పత్రిక సాక్షికి జగన్ వందల కోట్లు దోచిపెట్టాడని చంద్రబాబు

మిగతా 3 లో

## ఆత్మహత్య కాదు చంపేశారు

- వార్డెన్, ఆటో డ్రైవర్‌పై అనుమానాలు



**టి మీడియా, ఫిబ్రవరి 5,భువనగిరి:**

ఎస్సీ బాలికల వసతి గృహంలో ఇద్దరు పదో తరగతి విద్యార్థినులు ఆత్మహత్య కారణాల అన్వేషణలో%ాా% అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుల తల్లిదండ్రులు సరికొత్త ఆరోపణల నేపథ్యంలో ఈ అనుమానాలు బలపడుతున్నాయి. వార్డెన్ శైలజకు ఓ ఆటో డ్రైవర్‌తో అక్రమ సంబంధం ఉందని.. ఆ విషయం భవ్య, వైష్ణవికి తెలియటంతో వార్డెన్ వేధించారనే వాదన తెరపైకి వచ్చింది. అందుకే పిల్లలిద్దరినీ హత్య చేసే

మిగతా 2 లో

# కేంద్రానికి రైతు బాగు పట్టదా?

- రైతులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్
- ప్రాజెక్టులు కేఆర్ఎంబికి అప్పగిస్తే చూస్తూ ఊరుకోం
- లోక్‌సభ లో ఎంపీ నామ నాగేశ్వరరావు





**టి మీడియా, ఫిబ్రవరి 5,న్యూఢిల్లీ :**

బడ్జెట్‌లో ఏదో ఉంటదని ఊహిస్తే వ్యవసాయ రంగానికి, రైతులకు సర్వం మొండిచేయి చూపించారని బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నే, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాణం సందర్భంగా జరిగిన చర్చలో నామ పాల్గొని మాట్లాడారు. ఇప్పటికీ రైతులకు గిట్టుబాటు ధర లేకుండా చేశారని అన్నారు. బడ్జెట్‌లో కనీస మద్దతు ధర అమలు గురించిన ప్రస్తావనే లేకపోవడం వల్ల అన్నదాతలు నిరాశ చెందారని అన్నారు. పి.ఎం. కిసాన్ సాయాన్ని రూ.6వేలు నుంచి 10 వేలకు పెంచుతారని ఊదరగొట్టారని, కానీ బడ్జెట్‌లో ఎక్కడా ఆ ఊసే ఎత్తకపోవడం రైతులపై వారికున్న ప్రేమ ఎటువంటిదో స్పష్టమవుతుందని అన్నారు. కానీ దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని విధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణాలో వ్యవసాయానికి , రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారని,దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు బంధు పథకం ప్రవేశపెట్టి, ఎకరాకు రూ. 10వేల పంట పెట్టుబడి సాయం అందించిన ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు.పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘన చరిత్ర కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు. 2022%--% 23 నాటికి దేశంలో రైతుల ఆదాయాన్ని డబల్ చేస్తామని చెప్పారు.. కానీ బడ్జెట్‌లో ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు.కానీ తెలంగాణలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు మద్దతు ధర ఇచ్చి, రైతుల ఆదాయాన్ని కేసీఆర్ రెట్టింపు చేసిన చరిత్ర ఉందన్నారు.

### నవోదయ విద్యాలయం ఎక్కడ?

విభజన హామిలు అమలు విషయంలో కేంద్రం తెలంగాణ పట్ల తీవ్ర వివక్షతనే ప్రదర్శిస్తూ వచ్చిందని, ఇంత వరకు చాలా హామిలు అమలుకు నోచుకోలేదని ఎంపీ నామ ఆవేధన వ్యక్తం చేశారు. తెలంగాణా రాష్ట్రంలో 33 జిల్లాలున్నాయని, జిల్లాకో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇంతవరకు కేవలం 9 మాత్రమే ఏర్పాటు చేశారని, మిగతా వాటి గురించి ఎన్నిసార్లు ప్రస్తావించినా, ఎంత పోరాడినా ఇంత వరకు ఎందుకు మంజూరు చేయాలేదో కేంద్రం సమాధానం చెప్పాలని నామ లోక్‌సభ సాక్షిగా నిలదీశారు. ఈ విషయంలో కేంద్రం మొండిగా వ్యవహరిస్తుం దన్నారు.విభజన చట్టాన్ని తెచ్చి పదేళ్లు కావస్తున్నా నేటికీ చాలా హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. తెలంగాణకు సంబంధించి కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, జిల్లాలో నవోదయ విద్యాలయం వంటి హామీల కోసం పెద్ద ఎత్తున పోరాడామన్నారు.

### ఆయిల్‌పామ్ కు మద్దతు ధర కల్పించాలి

దేశంలోనే అత్యధిక స్థాయిలో తెలంగాణలో ఆయిల్ పామ్ పంట సాగవుతుందని, ఆయిల్ పామ్‌రైతులకు కనీస మద్దతు ధర లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇండోనేషియా, మలేషియా వంటి దేశాల్లో పెద్ద ఎత్తున ఈ పంట సాగువుతుందని, కానీ తెలంగాణలో కేసీఆర్ సర్కార్ ఇచ్చిన సబ్సిడీలు, ప్రోత్సాహం వల్ల పెద్ద ఎత్తున ఈ పంట సాగువుతుందని, తన పార్లమెంట్ పరిధిలో కూడా భారీగా ఈ పంట ఉందని, కానీ మద్దతు ధర లేకపోవడం వల్ల ఇబ్బందిపడుతున్నారని తెలిపారు.

### ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగించే ప్రసక్తేలేదు

కృష్ణా నదిపై ఉన్న నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి సాగునీటి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం వల్ల తెలంగాణ సమాజానికి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందని, ఈ విషయంలో పునరాలోచన చేయాల్సిందేనని నామ డిమాండ్ చేశారు.తెలంగాణ సమస్యను పరిష్కరించి,తగు చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ

మిగతా 2 లో

## వచ్చే ఏడాది నుండి ఐబీ విధానం వస్తుంది

**(మొదటిపేజీ తరువాయి..)**

గవర్నర్ తెలిపారు. ఏపీలో 55, 607 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. వైఎస్సార్ ఆసరా ద్వారా మహిళా గ్రూపులకు ఆర్థిక సాయం ఇచ్చామన్నారు. 78.84 లక్షల మంది మహిలలకు నాలుగేళ్లలో రూ. 25, 571 కోట్లు అందించామన్నారు. ఆక్వా రైతుల విద్యుత్ చార్జీల రాయితీ కోసం రూ. 3,186. 36 కోట్లు అందించామని తెలిపారు. రూ. 50.30 కోట్లతో 35 ఆక్వాల్యాబ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. మత్స్య కార కుటుంబాలకు రూ. 540 కోట్లు అందించామన్నారు. చేపల వేటకు వెళ్లి మరణిస్తే నష్టపరిహారం రూ. 5లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామన్నారు. ఫిషింగ్ బోట్లకు డీజిల్ సబ్సిడీ కోసం రూ. 128.27 కోట్లు ఇచ్చామన్నారు. రైతులు రాష్ట్రానికి వెన్నుమక62 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారని అన్నారు. 10, 778 రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు చేశామని గవర్నర్ చెప్పారు. ఇప్పటివరకూ 53. 53 లక్షల రైతులకు రైతు భరోసా ఇచ్చామన్నారు. రైతు భరోసా కింద రూ. 33, 300 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామన్నారు. 22.85 లక్షల రైతులకు రూ. 1, 977 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చామని తెలిపారు. మిచాంగ్ తుపానులో నష్టపోయిన రైతులకు రూ. 347.55 కోట్ల సాయం అందించామన్నారు. నాడు-నేడు ద్వారా ఆసుపత్రుల్లో మెరుగు సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. 53 ఏరియా ఆసుపత్రుల్లో, 9 జిల్లా ఆసుపత్రుల్లో వసతుల అభివఅద్ధి చేశామన్నారు. 1142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 177 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, రాష్ట్ర వ్యాప్తంగా 10, 132 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 12 మంది పారా మెడికల్ సిబ్బందిని నియమించామని గవర్నర్ తెలిపారు. ఇప్పటివరకూ రూ. 1.32 కోట్లు రోగులకు అందించామన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం దిశగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కొనసాగుతోందని గవర్నర్ ప్రశంసించారు.

## ఆత్మహత్య కాదు చంపేశారు

**(మొదటిపేజీ తరువాయి..)**

ముందు తప్పుడు సూసైడ్ లెటర్ రాయించారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. "మా మేడం శైలజ మంచిది.. ఆమెను ఒక్క మాట కూడా అనకండి" అని విద్యార్థినులు రాసినట్టు చెబుతున్న సూసైడ్ లెటర్‌తో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ స్థితిలో వార్డెన్ శైలజ, ఆటో డ్రైవర్ ఆంజనేయులుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరినీ ప్రశ్నిస్తున్నారు.

**ఆరుగురిపై కేసు నమోదు..**

మరోవైపు భువనగిరి హాస్టల్‌లో బాలికల ఆత్మహత్య కేసులో ఆరుగురిపై కేసు నమోదైంది. హాస్టల్ వార్డెన్ శైలజ, ఆటోడ్రైవర్ ఆంజనేయులు, వంట మనుషులు సుజాత, సులోచనపై కేసు నమోదు కాగా. అటు పీఈటీ ప్రతిభ, టీచర్ భువనేశ్వరిపై కేసు నమోదు చేశారు పోలీసులు. ఇప్పటికే హాస్టల్ వార్డెన్, ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు..అటు వార్డెన్ శైలజ, ఆంజనేయులును విచారిస్తున్నారు పోలీసులు. దోషులను శిక్షించాలంటూ విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేస్తున్నాయి..మరోవైపు విద్యార్థినుల ఆత్మహత్యతో హాస్టల్ ఖాళీ అయ్యింది.

## కేంద్రానికి రైతు బాగు పట్టదా?

**(మొదటిపేజీ తరువాయి..)**

ప్రజల హక్కులకు నష్టం కలిగించే ఏ అంశాన్ని అంగీకరించే ప్రసక్తేలేదని నామ స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తూ ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం,కష్టం కలిగే ప్రమాదం ఏర్పడిందని, ఈ విషయంలో బీఆర్ఎస్ ముందుండి పోరాడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులు కాపాడేందుకు క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ముందుకు పోతామని నామ లోక్‌సభలో ప్రకటించారు. 75 ఏళ్లలో జరగని అభివృద్ధిని కేసీఆర్ సర్కార్ 10 ఏళ్లలో చేసి, చూపించారని, వ్యవసాయాన్ని అగ్రగామిగా తీర్చి దిద్దారని అన్నారు. ఫలితంగా ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, ఆదాయాలు కూడా గణనీయంగా పెరిగాయన్నారు, మిషన్ భగీరథ పెట్టి, ఇంటింటికి తాగునీటిని అందించారని, కేంద్రం అదే పథకాన్ని కాపీ కొట్టిందన్నారు. జీడీపీ విషయంలో దేశంలో పరిస్థితి అంత ఆశాజనకంగా లేదన్నారు.అభివృద్ధిలో చైనా మేటిగా ఉందన్నారు.

**10 ఏళ్ల పోరాట ఫలితమే గిరిజన యూనివర్శిటీ**

విభజన చట్టంలో గిరిజన యూనివర్శిటీ గురించి ఉన్నా ఇంతకాలం ఇవ్వలేదని, 10 ఏళ్లుగా బీఆర్ఎస్ చేసిన పోరాటాల ఫలితంగా గిరిజన యూనివర్శిటీ ఏర్పాటవుతుందని అన్నారు.ఇది కేసీఆర్ సర్కార్ సాధించిన ఘన విజయమన్నారు. దేశంలోనే తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధికి కేసీఆర్ సర్కార్ ఎంతో కృషి చేసిందని పేర్కొంటూ తన నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జాతీయ రహదారుల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. ఏది ఏమైనా దేశాభివృద్ధికి మనమంతా సమైఖ్యంగా ముందుకు సాగుదామని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ



**టీ మీడియా, ఫిబ్రవరి 5, పెద్దపల్లి :**

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలనీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ, పెద్దపల్లి ఆర్డీవో సి.హెచ్. మధుమోహన్ తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సభ



**టీ మీడియా ఫిబ్రవరి 5, ముదిగొండ**

ఐదు సంవత్సరాలుగా విజయ వంతంగా వెంకటాపురాంకి సేవలం దించిన గ్రామ సర్పంచ్ కోటి అనంత రాములు, పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సభ సోమవారం మధ్యాహ్నం అక్షిత వెంచర్లో ఘనంగా జరిగింది. గ్రామ కార్యదర్శి నాయcం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిడీవో అశోక్, తహసిల్దార్ వై.రామారావు, ఈఓపిఆర్‌డి పి.సూర్యనారాయణ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, వ్యవసాయ శాఖ ఏఈఓ పిఆర్ఏఈఆర్ఐ వహీదా, స్థాcక చిరుమర్రి ఎంపీటీసీ అరుణ, స్కూల్ హెడ్మాస్టర్, స్టాఫ్ వివిధ పార్టీల నాయకcలు గ్రామ పెద్దలు సమక్షంలో సర్పంచ్ అనంతరాములుతో పాటు పాలకవర్గ సభ్యులకc శాలువాలు కప్పి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఐదేళ్లగా అనంతరం గ్రామంలో అందించిన సేవలను కొcయాడారు. ఉత్తమ సర్పంచ్‌గా ఎంపికైన ఈ గ్రామాన్న అన్ని వర్గాల ప్రజల మనల్ని పొందుతూ జిల్లాలో వెంకటాపురం గ్రామ ముఖచిత్రంను గుర్తింపు తేగలిగారు. అతిధులు అందరికీ పాలకవర్గ సభ్యులతో కలిసి విందు ఏర్పాటు చేశారు. పాలకcడిగా కాకcండా సేవకccగా సేవలందించారు. ఈ సందర్భంగా కార్యదర్శి, పంచాయతీ వర్కర్లు, వార్డు సభ్యులను సర్పంచ్ అనంతరాములును సన్మాcచారు. గ్రామంలోc పెద్దలు, యూత్ ఇతర వర్గాల ప్రజలు హాజరయ్యారు.

## జాతీయ పురస్కారం అందుకున్న శ్రీరాముల గంగాధర్



**టీ మీడియా, ఫిబ్రవరి 5, జన్నారం:**

స్వామివివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీశాంతి కృష్ణ సేవా సమితి, శ్రీ విశ్వకర్మ సేవా ఫౌండేషన్, తెలుగు వెలుగు సాహితీ వేదిక, విశ్వ కర్మ గాయత్రీ నాట్య కళా వేదిక ఆధ్వర్యంలో యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాల ప్రధాన ఉత్సవ కార్యక్రమాన్ని హన్మకొండలోని టీఎన్జీవో భవనంలో నిర్వహించారు. ఈ జాతీయ పురస్కారాలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జన్నారం మండలానికి చెందిన అఖిల భారత విశ్వకర్మ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ ఎంపికయ్యారు. ఈ పురస్కారాన్ని ఆయన యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ వారిచే తిస్కున్నరు. ఈ సందర్భంగా గంగాధర్ ను పలువురు అభినందించారు.

# గ్రామీణ వైద్యుల్ల సమస్యల పరిష్కారం నా బాధ్యత

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**టి మీడియా, ఫిబ్రవరి 5,ఖమ్మంబ్యూరో :**

గ్రామాలలో పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్న గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం తన బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాలులో తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం పదవ మహాసభ సంఘం జిల్లా అధ్యక్షుడు హసన్ అధ్యక్షతన జరిగింది. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి తుమ్మల ప్రసంగిస్తూ గ్రామాలలో మంచి పేరు సంపాదించుకుంటున్న మైనార్టీ గ్రామీణ వైద్యులు తన గెలుపుకూ చేసిన సహాయ ,సహకారాలు మరువలేనివి అన్నారు. ఖమ్మం జిల్లా తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం డిమాండ్లు మొత్తం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యుల సమస్యలకు అద్దం పడుతున్నాయన్నారు. వృత్తికి సంబంధించిన సమస్యలు ,గ్రామీణ వైద్యుల కార్యాలయాలకు స్థలాలు అంశంపై దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తు అవసరాలకు సంఘాలకు సంఘ భవనాల అవసరం ఉంటుందని, ఒక రోజు ముందు హైదరాబాదుకు వస్తే సమస్యలు కొన్ని ఇతర మంత్రులకు చెందినవని, వాటిని అయా మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నిస్తానన్నారు. తన పర్యటనలో మహాసభ కార్యక్రమం లేదని ,వెళుతూ మార్గమధ్యలో సభకు వచ్చానన్నారు. తన గెలుపులో భాగస్వాములైన మైనార్టీ గ్రామీణ వైద్యుల కు ఈ సందర్భంగా తన కృతజ్ఞతలు తెలిపారు. తొలుత ఆయన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ . హసన్ మాట్లాడుతూ తమ సంఘం ప్రధానంగా గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందని, ఇదే సమయంలో సంఘం బలోపేతం మే లక్ష్యంగా కార్యాచరణ పెట్టుకుంటామన్నారు. అన్నివేళలా గ్రామీణ వైద్యులకు అండదండలుగా ఉంటామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్. జానీ మియా మాట్లాడుతూ తమ ఆర్ఎంపీల డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అమలు చేయాలని కోరారు.మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ హసన్ ( నేరద) , సంఘం వ్యవస్థాపకులు షేక్ . నజిరుద్దీన్ , జిల్లా కోశాధికారి షేక్. బాబు సాహెబ్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్. ఖాసిం , షేక్. చాంద్ పాషా , జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ . అషా, ప్రచార కార్యదర్శులు షేక్. అమీర్ , షేక్ జానీ (శ్రీరాంగిరి), కార్యదర్శులు షేక్. అబ్జల్ ,షేక్ .మస్తాన్ పా షా, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు షేక్ అహ్మద్ పాష , షేక్. వలి , షేక్ .షాజహాన్ , షేక్. నబి , షేక్. మన్సూర్ అలీ, మహిమూధ్ , షేక్ . బాజీ , షేక్. రబ్బాని , షేక్. నబీ , ఈశాక్ , షాక్ పాషా , డివిజన్ అధ్యక్షుడు షేక్. జానీమియా , షేక్. రంజాన్ పా షా,షేక్. మౌలానా ,షేక్. అఖిల్ అహ్మద్ , షేక్ . పా షా , షేక్. అజిముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాదితో సమానంగా వనరుల్లో వాటా రావాల్సిందే..

- ఢిల్లీపై ఉమ్మడిపోరుకు దక్షిణాది రెడీ..



**టి మీడియా, ఫిబ్రవరి 5,బెంగళూరు:**

దక్షిణ భారతాన్ని ప్రత్యేక దేశం చేయాలంటూ కర్నాటక ఎంపీ డికెసురేశ్ వినిపించిన డిమాండ్, కేవలం డిమాండ్‌గానే ఉండిపోయేలా కనిపించడం లేదు. కర్నాటక కేంద్రంగా ఒక బలమైన ఆలోచనకు కసరత్తులు సాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వంపై ఉమ్మడిపోరుకు దక్షిణాది రాష్ట్రాలను సిద్ధం చేసేలా ప్రణాళికలు సాగుతున్నాయి. ఆర్థికంగా, రాజకీయంగా చాలా ఇంపాక్ట్ చూపేలా బెంగళూరు కేంద్రంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక కూటమి ఏర్పాటుకు రంగం సిద్ధం అవుతోంది. కర్నాటక సిఎం సిద్ధరామయ్యకు ఆర్థిక సలహాదారు అయిన బసవరాజ్ రాయరెడ్డి ఇందుకోసం కసరత్తులు చేస్తున్నారు. సమాఖ్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ కూటమి ఉంటుందని చెబుతున్నారాయన. సమాఖ్య విధానంలో అన్ని రాష్ట్రాలకు సమాన హక్కులు ఉండాలని బసవరాజ్ రాయరెడ్డి అంటున్నారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాల వాదన జాతీయ స్థాయిలో వినబడటం లేదనీ, అందుకే బలమైన వేదిక అవసరమని రాయరెడ్డి ఇస్తున్న వివరణ. పైకి రాజకీయం గురించి మాట్లాడకున్నా, ఆర్థిక అంశాలనే అజెండా చేసుకోవడానికి తెరవెనక సీన్ రెడీ అవుతోంది.కేంద్రం నుంచి వనరుల్లోనూ, పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలోనూ మీద వివక్ష చూపిస్తున్నారని దక్షిణాది రాష్ట్రాలు పలు సందర్భాల్లో వ్యాఖ్యానిస్తూ వచ్చారు. కానీ మొన్నటి నిర్మలా సీతారామన్ బడ్జెట్ తర్వాత, డి కె శివకుమార్ తమ్ముడు, కర్నాటక కాంగ్రెస్ ఎంపీ అయిన డి కె సురేష్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి.కేంద్రం నుంచి తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన నిధులవాటా దక్కడం లేదని మొన్నటిదాకా బి ఆర్ ఎస్ నేతలు బలంగా వాదన వినిపించారు. ఇక 15వ ఆర్థిక సంఘం- తమకు పన్నుల రూపంలో రావల్సిన ఆదాయం తగినంతగా ఇవ్వలేదని కర్నాటక సీఎం సిద్దరామయ్య కూడా విమర్శించారు. వనరుల విషయంలో కేంద్ర ప్రభుత్వ వివక్షను ఎదుర్కోవడానికి దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని కేరళ మాజీ ఆర్థికమంత్రిథామస్ గతంలో పిలుపునిచ్చారు.ఈ పరిస్థితుల్లో ఎల్లుండి, అంటే ఏడో తేదీన ఢిల్లీలో కర్నాటక కాంగ్రెస్ విభాగం ధర్నాచేస్తోంది. వనరులు, పన్నుల్లో న్యాయపరమైన వాటా కోసం పోరాటం చేయడం మినహా మరో దారి లేదనిశివకుమార్ అంటున్నారు. అయితే, ఎన్నికల ముందు కర్నాటక ప్రయత్నాలు ఎంతవరకు వర్కవుట్ అవుతాయన్నదే అసలు పాయింట్.

## పంజాగుట్ట సిఐ దుర్గారావు అరెస్ట్

- మాజీ ఎమ్మెల్యేకుమారుడు తప్పించుకున్న కేసు



**టి మీడియా, ఫిబ్రవరి 5, హైదరాబాద్:**

పంజాగుట్ట సిఐ దుర్గారావును పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ ప్రజాభవన్ వద్ద బారికేడ్ కొట్టిన కేసులో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్ తప్పించుకున్న కేసులో సిఐ దుర్గారావు నిందితుడిగా ఉన్నారు. ఇటీవల పంజాగుట్టలో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది అంతా సిపికి బదిలీ అయిన సంగతి తెలిసిందే. అయితే సస్పెన్షన్ తర్వాత సిఐ దుర్గారావు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. తోటి సిబ్బంది లీకేజీలతో తప్పించుకుంటున్న దుర్గారావు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో సిఐ దుర్గారావును అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. తాజాగా ఎపిలోని అనంతపురం జిల్లా గుంతకల్లులో సిఐ దుర్గారావును పోలీసులు అరెస్టు చేశారు. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వద్ద రోడ్డు ప్రమాదం కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో దుర్గారావు నిందితుడు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు పారిపోయేందుకు దుర్గారావు సహకరించినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో సిఐ దుర్గారావును హైదరాబాద్ సిపి కొత్తకోట శ్రీనివాస్ సస్పెండ్ చేశారు. ఇదే కేసులో బోదన్ సిఐ ప్రేముకుమార్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రేమ్ కుమార్ షకీల్ కొడుకు బలవంతంగా విదేశాలకు వెళ్లిన సంగతి తెలిసిందే. దుర్గారావును సస్పెండ్ చేసిన అనంతరం అతడు పరారీలో ఉన్నాడు. ఎట్టకేలకు దుర్గారావును పోలీసులు అరెస్ట్ చేశారు. బేగంపేటలోని ప్రజాభవన్ వద్ద షకీల్ కుమారుడు సోహెల్ కారును అతివేగంతో అతివేగంగా నడుపుతూ బారికేడ్లను ఢకొట్టాడు. పంజాగుట్ సిఐ సోహెల్‌కు బదులుగా మరో వ్యక్తిపై కేసు నమోదు చేశారు. దీంతో స్పందించిన పోలీసు అధికారులు సిఐని సస్పెండ్ చేశారు. సెక్షన్ 17 కింద కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. అప్పట్లో ర్యాష్ డ్రైవింగ్ చేసి ఒకరి మరణానికి కూడా సోహెల్ కారణమని వార్తలు వచ్చాయి. అయితే అప్పుడు షకీల్ ఎమ్మెల్యేగా అధికార పార్టీలో ఉండడంతో సోహెల్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలుస్తోంది. బేగంపేట ప్రజాభవన్‌లో సోహెల్ నిర్లక్ష్యపు డ్రైవింగ్ కేసులో పోలీసులకు చిక్కారు.

## ముఖ్యమంత్రిని అరెస్టు చేసిన కాళరాత్రిగా జనవరి 31

- అసెంబ్లీలో హేమంత్ సోరెన్ భావోద్వేగ ప్రసంగం..




**టి మీడియా, ఫిబ్రవరి 5,హైదరాబాద్:**

దేశ చరిత్రలో ఓ ముఖ్యమంత్రిని అరెస్టు చేసిన కాళరాత్రిగా జనవరి 31 మిగిలిపోతుందని ఝూర?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ పేర్కొన్నారు. ఝూర?ండ్ అసెంబ్లీ సమావేశాలలో హేమంత్ సోరెన్ భావోద్వేగంతో ప్రసంగించారు. తీవ్ర ఆవేదనతో, ఒక్కో పదం కూడగట్టుకుంటూ మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అసెంబ్లీలో ఫ్లోర్ టెస్ట్ సందర్భంగా కోర్టు ప్రత్యేక అనుమతితో హేమంత్ సోరెన్ సోమవారం ఉదయం అసెంబ్లీకి చేరుకున్నారు. ఈడీ అధికారులు, పోలీసుల ప్రత్యేక భద్రత మధ్య ఆయన అసెంబ్లీకి వచ్చారు. రెండు రోజుల అసెంబ్లీ సమావేశాలలో తొలి రోజు సమావేశాలను ప్రారంభిస్తూ గవర్నర్ ప్రసంగించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే హేమంత్ సోరెన్ మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓ ముఖ్యమంత్రిని అరెస్టు చేయడం బహుశా దేశంలోనే ఇదే మొదటిదని చెప్పారు. జనవరి 31 తేదీ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయమని పేర్కొన్నారు. ఈ ఘటనలో రాజ్ భవన్ పాత్ర కూడా ఉందని తాను నమ్ముతున్నట్లు సంచలన ఆరోపణలు చేశారు. లాండ్ స్కామ్ లో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న హేమంత్ సోరెన్ ను ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు గత నెల 31 న అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దీంతో ముఖ్యమంత్రి పదవికి హేమంత్ రాజీనామా చేశారు. అనంతరం ఝూర?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) కూటమి శాసనసభా పక్షనేతగా చంపయి సోరెన్ ను ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. ఎమ్మెల్యేల మద్దతుతో చంపయి సోరెన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

## గ్రామ పంచాయతీ విధులను ప్రత్యేక అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**టీ మీడియా, ఫిబ్రవరి 5, పెద్దపల్లి :**

గ్రామ పంచాయతీ విధులను ప్రత్యేక అధికారులు పకడ్బందీగా నిర్వహిస్తూ ప్రజలకు అందే సేవలలో ఇబ్బందులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని, నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం విధులను ప్రత్యేక అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో గ్రామ పంచాయతీలకు నియమించిన ప్రత్యేక అధికారులతో గ్రామ పంచాయతీ విధులు, నూతన పంచాయతీ రాజ్ చట్టం, తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. గ్రామాల్లో సర్పంచ్ ల పదవి కాలం ముగిసినందున మళ్ళీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, గ్రామాలలో మంచి పరిపాలన అందించే అవకాశం మనకు లభించిందని దానిని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన పెంచుకొని విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, పంచాయతీ నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపు, అభివృద్ధి పనులు, తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని ప్రత్యేక అధికారులు ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత కల్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ లో ప్రస్తుత పారిశుధ్య పరిస్థితిని గమనించాలని, చెత్త సేకరణ, ఇంటి వద్ద తడి, పొడి చెత్త వేరు చేయడం, గ్రామాలలో రోడ్డుపై చెత్త వేయకుండా ఉండడం వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఉన్న ఇండ్ల మ్యాపింగ్ పూర్తి చేసి గ్రామీణ నీటి సరఫరా అధికారులతో సమన్వయం చేసుకుంటూ రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, డి ఆర్ డి ఓ శ్రీధర్, ఆర్.డబ్ల్యు. ఎస్., పి.ఆర్, మిషన్ భగీరథ అధికారులు, ట్రైనర్ లు డి.టి.ఎం. సురేందర్, డి.ఎల్.పి. ఓ. రాంబాబు, ఎస్.బి.ఎం. రాఘవులు, డి.పి.ఎం. రజాక్, జి.పి. ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు కన్నుమూత



**టీ మీడియా, ఫిబ్రవరి 5,సుల్తానాబాద్ :**

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిరుదు రాజమల్లు సుమారు నెలరోజుల క్రితం ఊపిరితిత్తుల సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చేరినారు. పది రోజుల తర్వాత మెడికవర్ హాస్పిటల్ లో చేర్పించారు. మెడి కవర్ హాస్పిటల్ లో వైద్యులు సర్జరీ చేసి మూడు రోజుల క్రితం హాస్పిటల్ నుండి డిశ్చార్జి అయిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు హైదరాబాదులోని తన నివాసంలో సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. బిరుదు రాజకీయ జీవితంలోకి తొంగి చూస్తే.. ప్రజల కష్టసుఖాల్లో, ఆపదలలో, శత్రువైన ప్రత్యర్థి కూడా తమ్మి అంటూ పలకరించి అజాత శత్రువుగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాయమల్లు. ఆయన ప్రస్థానం సుల్తానాబాద్ గ్రామపంచాయతీలో కారోబార్ గా చిరు ఉద్యోగంతో జీవనాన్ని ప్రారంభించి, ఎన్టీఆర్ అభిమాన సంఘం ను స్థాపించి, సర్పంచ్ గా, ఎల్ ఎం బి బ్యాంకు చైర్మన్ గా, మండల ప్రజా పరిషత్ అధ్యక్షునిగా, ఎన్టీ రామారావు ప్రియ శిష్యునిగా, శాసనసభ్యునిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా అంచలంచెలుగా ఎదిగి బడుగు బలహీన వర్గాల, అణగారిన వర్గాల మనిషిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో ఉన్నతమైన పేరు సంపాదించుకున్న ప్రజల మనిషి.అందరికీ ఆదర్శంగా నిలిచి,ఎంతోమంది జీవితాలకు వెలుగునిచ్చి, ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా, సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, సింగిల్ విండో చైర్మన్లుగా, మార్కెట్ కమిటీ చైర్మన్ లుగా గెలిపించి రాజకీయ భవిష్యత్తును కల్పించి, ఉద్యోగాలు ఇప్పించి ఉద్యోగాల్లో స్థిరపడేలా చేసిన ఘనత బిరుదుకే దక్కింది.




## అవార్డుల రారాజు మేజిక్ రాజా

- ఒకే రోజు రెండు పురస్కారాలను అందుకోవడం విశేషం

**టీ మీడియా,ఫిబ్రవరి 5, గోదావరిఖని :**

కవి,రచయిత, విలేకరి,వ్యాఖ్యాత, నటుడు, ఇంద్రజాలికుడు, మిమిక్రీ ఆర్టిస్ట్, వెంట్రిలాక్విస్ట్, మోటివేటర్, బహుముఖ ప్రజ్ఞాశాలిగా అవార్డులు ఆయనకు కొత్తేం కాదు.ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలలోనూ ఎన్నో సన్మాన-సత్కారాలను,పురస్కారాలను అందుకున్న రాజా ఆదివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ లో,పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఒకేరోజు రెండు పురస్కారాలను అందుకోవడం విశేషం. దాదాపు పాతికేళ్లకుపైగా లోకల్ ఛానల్ లో న్యూస్ రీడర్ గా పనిచేసి, ప్రస్తుతం తానే సొంతంగా ఒక యూట్యూబ్ న్యూస్ ఛానల్ ను నిర్వహిస్తున్న రాజాను జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్-మంచిర్యాల శాఖ తృతీయ సంస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం నస్పూర్ లోని కామ్రేడ్ పి.నర్సయ్య భవన్ లో నిర్వహించిన 'విశిష్ట ప్రతిభా అవార్డ్స్-2024' కార్యక్రమంలో 'అవుట్ స్టాండింగ్ న్యూస్ రీడర్ అవార్డ్' నిచ్చి సత్కరించారు. అలాగే బిట్ బిట్ డాన్స్ అకాడమీ,దేవా కళా బృందం గోదావరిఖని ఆర్.సి.ఓ.ఏ క్లబ్ లో ఆదివారం రాత్రి నిర్వహించిన 'తెలంగాణ రాష్ట్ర పురస్కారాలు-2024' లో పలు కళలలో బహుముఖ ప్రావీణ్యం కలిగిన వారిగా రాజాను గుర్తించి 'సకల కళా వల్లభ అవార్డ్' నిచ్చి సత్కరించారు.కాగా రాజా ఒకేరోజు రెండు జిల్లాలలో పురస్కారాలను అందుకోవడం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం,నియర్ అండ్ డియర్ ఫ్రెండ్లీ ఆర్గనైజేషన్, రామగుండం ఏరియా యూ ట్యూబర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.



## "జాతర" ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 5, గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గం లోని అంతర్గం మండలం గోదావరి ఒడ్డున గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర పనులను సోమవారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతరకు పెద్దపల్లి మంచిర్యాల జిల్లాల నుంచి మూడు లక్షల కు పైగా భక్తులు వస్తారని, వారికి పూర్తి సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే తెలిపారు. గోలి వాడ జాతర వద్ద నేల చదును పనులను ఆయన ప్రారంభించారు. అమ్మవార్ల గద్దెల సమీపంలో ఎన్టిపిసి చేపడుతున్న ప్రహరీ నిర్మాణ సిమెంట్ స్తంభాలను తానే బ్లేడు ట్రాక్టర్ తో ఎమ్మెల్యే కూల్చివేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ ప్రహరీ గోడ నిర్మించడం సరైనది కాదన్నారు .దర్శనం కోసం వచ్చే వృద్ధులు, గర్భిణులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు కలిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జాతర ఏర్పాట్లకు సంబంధిత అధికారులు ప్రభుత్వంతో పాటు ఎన్టిపిసి పూర్తి సహకారాన్ని అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండలం ఎమ్మార్వో రామ్మోహ(నావు, ఎంపీడీవో యాదగిరి సమ్మిరెడ్డిలు, స్పెషల్ ఆఫీసర్ స్వరూప రాణి, సెక్రటరీ స్రవంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వాస పరీక్షలో నెగ్గిన చంపై సోరెన్ సర్కార్..

- ఓటింగ్‌కు హాజరైన మాజీ సీఎం..

**టీ మీడియా, ఫిబ్రవరి 5,జార?ండ్ :**
ఉత్కంఠ భరితంగా సాగిన జార?ండ్ అసెంబ్లీ బలపరీక్షలో సీఎం చంపై సోరెన్ నెగ్గారు. దీంతో రాష్ట్రంలో రాజకీయ సంక్షోభానికి తెరపడింది. అసెంబ్లీలో విశ్వాస పరీక్షకు మద్దతుగా 47 మంది ఎమ్మెల్యేలు ఓటేశారు. వ్యతిరేకంగా 29 మంది ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు ఓటేశారు. హేమంత్ సోరెన్ సీఎం పదవికి రాజీనామా చేయడంతో కొత్తగా సీఎంగా ప్రమాణం చేసిన చంపై సోరెన్ ఇవాళ బలపరీక్ష నిరూపించుకున్నారు. కాగా.. భూ కుంభకోణం కేసులో ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కస్టడీలో ఉన్న హేమంత్ సోరెన్ రాజీనామా చేయడంతో 81 మంది సభ్యుల అసెంబ్లీలో చంపై సోరెన్ మెజారిటీని నిరూపించుకోవాల్సి వచ్చింది. ఫ్లోర్ టెస్ట్ నేపథ్యంలో హేమంత్ సోరెన్‌ను ఈడీ అసెంబ్లీకి తీసుకొచ్చింది. బలపరీక్షకు ముందు అసెంబ్లీలో మాట్లాడిన చంపై సోరెన్ ప్రజల మద్దతుతో ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. చంపై సోరెన్.. హేమంత్ సోరెన్ 2.0 అంటూ అభివర్ణించారు. హైదరాబాద్ నుంచి నిన్న రాత్రి రాంచీ చేరుకున్న కూటమి ఎమ్మెల్యేలతో సీఎం చంపై సోరెన్ ఈ ఉదయం అసెంబ్లీకి




చేరుకున్నారు. ఎమ్మెల్యేలకు బీజేపీ గాలెం వేస్తుందన్న ఊహాగానాల మధ్య.. జేఎంఎం-ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి తమ ఎమ్మెల్యేలను హైదరాబాద్ రిసార్ట్‌కు పంపింది. అనంతరం ఆదివారం రాత్రి రాంచీకి చేరుకుని అసెంబ్లీకి హాజరయ్యారు.అసెంబ్లీలో హేమంత్ సోరెన్ మాట్లాడుతూ.. జనవరి 31 నాటి పరిణామాలను బ్లాక్ డేగా అభివర్ణించారు. జనవరి 31న ఒక ముఖ్యమంత్రిని అరెస్టు చేయడాన్ని దేశం తొలిసారిగా చూసిందని, ఈ కుట్రలో రాజ్‌భవన్ హస్తం ఉందని ఆరోపించారు. తన అరెస్టుకు సంబంధించిన స్క్రిప్ట్‌ను చాలా ప్లాన్‌గా రచించారని అన్నారు. భూ కుంభకోణంలో తన ప్రమేయం ఉందని రుజువు చేస్తే ఆ రోజు రాజకీయాల నుంచి తప్పుకుంటానని హేమంత్ సోరెన్ చెప్పారు. గిరిజనులపై కుట్ర పన్నారని, గిరిజన సీఎం అయిదేళ్లు పూర్తికాకుండానే దించాలనుకున్నారని మాజీ సీఎం ఆరోపించారు. 8.3 ఎకరాల భూమి తనదేనని రుజువు చేసే సాక్ష్యాలను ఎవరైనా సమర్పిస్తే రాజకీయ పదవి నుంచి వైదొలగేందుకు సిద్ధమని హేమంత్ సోరెన్ తెలిపారు. 2000ల నుంచి జార?ండ్‌ను ఎవరు పాలిస్తున్నారో తమకు తెలుసని.. ఇంతకు ముందు ఎలాంటి కుంభకోణాలు జరగలేదని వారు చెప్పారని గుర్తుచేశారు. ఫిబ్రవరి 2న, చంపాయ్ సోరెన్ జార?ండ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. జార?ండ్ అసెంబ్లీలో తన కూటమి మెజారిటీని నిరూపించుకోవడానికి ఫిబ్రవరి 5 వరకు సమయం ఇచ్చారు. 81 స్థానాలున్న జార?ండ్ అసెంబ్లీలో జార?ండ్ ముక్తి మోర్చాకు 29 సీట్లు, దాని మిత్రపక్షమైన కాంగ్రెస్‌కు 17, ఆర్జేడీ, సీపీఐ (ఎంఎల్)లకు ఒక సీటు చొప్పున ఉన్నాయి. గత నెలలో జేఎంఎం ఎమ్మెల్యే ఒకరు రాజీనామా చేశారు.




## నిందితుల పై వెంటనే చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వం మారిన విద్యార్థులపై ఆగని అరాచకాలు
- వార్డెన్ ను వెంటనే సస్పెండ్ చేయాలి
- నిందితులను కటినంగా శిక్షించాలి
- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్ డిమాండ్

**టీ మీడియా, ఫిబ్రవరి 5, పెద్దపల్లి :**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుఅజయ్ మాట్లాడుతూ.. భువనగిరిలో పదోవ తరగతి విద్యార్థుల మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయా, విద్యార్థుల వసతి గుర్హాలోకి ఆటో డ్రైవర్లు ఎలా ప్రవేశిస్తారు. ఆటో డ్రవర్లను వార్డెన్ వసతి గృహాల్లో ఎలా అనుమతించరు. పదే పదే పిర్యాదు చేసిన వార్డెన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని వసతి గృహాల్లో భద్రత విపల్యం స్పష్టంగా కనిపిస్తుంది. దీనిపై ప్రభుత్యం ఎందుకు స్పందించడం లేదు. ప్రభుత్యం ఏర్పడి రోజులు గడుస్తున్న విద్యా శాఖకు మంత్రి లేదు. ప్రభుత్వనికి విద్యా వివస్తపై ఎంత చితసుది ఉందో అర్థం అవుతోంది. రోడ్ మీద ఫుడ్ స్టాల్ తొలగిస్తే వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి ఇద్దరు పదో తరగతి విద్యార్థులు మరణిస్తే స్పందన లేదు. ఈ ఘటనను ఏబీవీపి తీవ్రంగా ఖండిస్తుంది. మరణించిన విద్యార్థులకు కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలి. ప్రభుత్వం ఇకనైనా స్పందించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఏబీవీపీ తరుపున హెచ్చరిస్తున్నాము. గత ప్రభుత్యం మంత్రులని, ఎమ్మెల్యేను ఇలాగే ప్రశ్నించాము. ప్రభుత్యం విద్యార్థులకు అన్యాయం చేస్తే ఈ ప్రభుత్యం మంత్రులకు, ఎమ్మెల్యేకు కూడా అదే పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నాం. ఈ ఘటనపై వెంటనే విచారణ జరిపి నిందితులపై కటినంగా చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల వసతి గృహాల్లో ప్రతిష్టభద్రత కల్పించాలి. అని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ శ్రీపతి సాయి తేజ, జిల్లా ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ ఓమేష్, నగర కార్యదర్శి అజయ్, నాయకులు అజయ్, రాము, సాయి తేజ, తదితరులు పాల్గొన్నారు.



## "జాతరలో" హోర్డింగులు, ఫ్లెక్సీలు నిషేధం

**టీ మీడియా, ఫిబ్రవరి 5, గోదావరిఖని:**
గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరలో అనధికారిక హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం నిషేధించినట్టు రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్, కమిషనర్ సిహెచ్ నాగేశ్వర్ తెలిపారు. సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో వ్యాపారస్తులతో, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రామగుండం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఫ్లెక్సీల, ప్రకటనలకు ప్రత్యామ్నాయంగా ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహించుకోవచ్చు అని సూచించారు. జాతరలో ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేసిన వారి నుండి నగరపాలక సంస్థ ఎలాంటి రుసుము వసూలు చేయదని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, బాల రాజ్ కుమార్, కన్నూరి సతీష్ కుమార్, శంకర్ నాయక్, కొమ్ము వేణు, దొంత శ్రీనివాస్, నాయకులు సలీం, కలువల సంజీవ్, గాదం నందు, నగునూరి రాజు, నీలం గణేష్, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు అశోకరావు, చొక్కారపు వెంకటేశ్వర్లు, వాసంతి శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని స్థానిక మాదిగలకే కేటాయించాలి

- మాదిగ ఐక్యవేదిక డిమాండ్

**టీ మీడియా, ఫిబ్రవరి 5, సుల్తానాబాద్ :**
రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అన్ని పార్టీల నాయకులు స్థానిక మాదిగలకే కేటాయించాలని మాదిగ ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్యవైశ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాదిగ ఐక్య వేదిక నాయకులు పల్లె సదానందం మామిడిపల్లి బాబయ్య మాటూరు దుర్గయ్య సంకనపల్లి లక్ష్మయ్య న్యాతరి ప్రభాకర్ న్యాతరి శ్రీనివాస్ మంథని రమేష్ కాంపల్లి ప్రభాకర్ కోటగిరి పాపయ్య తదితరులు మాట్లాడుతూ.. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు దాదాపు రెండు లక్షల 85 వేల ఓటర్లు ఉన్నారని ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకులకు టికెట్ కేటాయిస్తే విజయం సాధిస్తామన్నారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానిక మాదిగలకు కేటాయించకపోవడంతో ఓటమి పాలవుతున్న పరిస్థితిని గమనించాలన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో స్థానిక మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికే అన్ని పార్టీలు టికెట్ కేటాయించాలని లేనియెడల తగిన గుణపాఠం చెప్పుతామని వారు తెలిపారు. కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు స్థానిక మాదిగలకు పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఆశిస్తున్న సినీ నిర్మాత

- ఆసంపల్లి శ్రీనివాస్ దరఖాస్తు

**టీ మీడియా, ఫిబ్రవరి 5, సుల్తానాబాద్ :**
కాంగ్రెస్ పార్టీ నాయకులు, రియాల్టర్, సినీ నిర్మాత, ఆసంపల్లి శ్రీనివాస్ పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. గాంధీభవన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జ్ అల్లం భాస్కర్ కు శనివారం దరఖాస్తు అందజేశారు. శ్రీనివాస్ పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని తెలుకుంట గ్రామానికి చెందిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో స్థానికునికి మాదిగ సామాజిక వర్గానికి ఈసారి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్న నేపథ్యంలో ఆసంపల్లి శ్రీనివాసులు మరింత బలాన్ని చేకూర్చనుంది. మంత్రి శ్రీధర్ బాబు అనుచరుడిగా పార్టీలో గుర్తింపు పొందాడు. కాంగ్రెస్ పార్టీ ఆశీస్సులతో పెద్దపల్లిలో విజయం సాధిస్తానని భీమా వ్యక్తం చేశారు.



## ఎన్నికల్లో రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు గెలవాలి

(మొదటిపేజీ తరువాయి..)

మండిపడ్డారు. ఏపీ పోలీసులు హైదరాబాద్ లో గంజాయి అమ్ముతూ దొరికిపోయారని అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం చేసే బాధ్యత తమదేనని చంద్రబాబు చెప్పారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని.. ఉద్యోగం వచ్చేంత వరకు నిరుద్యోగ భతి ఇస్తామని చెప్పారు. ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1,500 ఇస్తామని.. ఇంట్లో ఎంత మంది ఆడబిడ్డలు ఉంటే అందరికీ ఇస్తామని తెలిపారు. తల్లికి వందనం పేరుతో పిల్లలకు రూ.15 వేలు ఇస్తామని అన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తామని చెప్పారు. ఆడబిడ్డల కోసం ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హౌమ్ అవకాశం కల్పిస్తామని చెప్పారు. రైతును రాజుగా చేస్తామని.. ఏడాదికి రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే వచ్చి అందరికీ పెన్షన్ ఇస్తామని చెప్పారు. పేదలకు 2 సెంట్ల ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు. టిడ్కో ఇళ్లను ఉచితంగా ఇస్తామని చెప్పారు.

## తెలంగాణను అడుక్కునే స్థితికి తీసుకువచ్చారు

- సిఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం

**టీ మీడియా, ఫిబ్రవరి 5, హైదరాబాద్:**
కష్ణా నదిపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులను నెల రోజుల్లో కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్(కేఆర్ఎంబీ)కి అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఈ అంశంపై సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో జరిగిన కేఆర్ఎంబీ రెండో సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు కేఆర్ఎంబీ రెండో మీటింగ్ మినట్స్‌లోనే ఉన్నాయన్నారు. తాము నిలదీశాకే ప్రాజెక్టులపై ఢిల్లీకి లేఖ రాశారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కృష్ణాపై ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించలేదని, కేవలం రెండు నెలల పాలనలోనే కాంగ్రెస్ ఆ పని చేసిందని విమర్శించారు. తప్పులను కప్పి పుచ్చుకునేందుకే సర్కారు పెద్దలు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థితికి తీసుకువచ్చారని మండిపడ్డారు. రాజకీయాలు కాదు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగేలా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక నుంచి ప్రాజెక్టులపైకి వెళ్లాలంటే సీఆర్పీఎఫ్ అనుమతి తప్పనిసరన్నారు. ప్రాజెక్టుల అప్పగింత వల్ల ఏపీ లాభం జరుగుతుందని పత్రికలో వచ్చినా సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు





## కాంగ్రెస్ ఖాతాలో ఖానాపూర్..

- బిఆర్ఎస్ చేజారిన మునిసిపాలిటీ

**టి మీడియా, ఫిబ్రవరి 5,నిర్మల్ :**
జిల్లా ఖానాపూర్: బీఅర్ఎస్ పార్టీకి చెందిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్ ల పై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం 9 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతు తెలిపినట్లు నిర్మల్ ఆర్డీవో మున్సిపల్ ప్రత్యేక అధికారి రత్న కళ్యాణి తెలిపారు. గత మూడు నెలలుగా క్యాంపు రాజకీయాల అనంతరం సోమవారం అవిశ్వాస సమావేశం నిర్వహించారు. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లపై అవిశ్వాసానికి మద్దతుగా గత నెల 5న బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, స్వతంత్ర పార్టీలకు చెందిన 9మంది కౌన్సిలర్లు నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ కు నోటీసులు ఇచ్చారు.వీరి నోటీసుల అనంతరం కలెక్టర్ జనవరి 12న, ఫిబ్రవరి 5న అవిశ్వాస నోటీసుపై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు నోటీసులు జారీచేశారు. ఈ మేరకు ప్రత్యేక సమావేశ నిర్వహణ బాధ్యతలు నిర్మల్ ఆర్డీవో రత్న కళ్యాణికి అప్పగించడంతో ఆమె సోమవారం సమావేశం నిర్వహించారు. చైర్మన్ కు వ్యతిరేకంగా బీఅర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు, కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు, బీజేపీకి చెందిన ఒక్కరు, స్వతంత్ర అభ్యర్థి ఒక్కరు ఓటు వేయడంతో అవిశ్వాసం నెగ్గింది. అవిశ్వాస ప్రక్రియ నివేదికను కలెక్టర్ కు అందజేస్తామని ఆర్డీవో తెలిపారు. కాగా కొత్త మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ గా ఎవరిని ఎన్నుకుంటారన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఖానాపూర్ మున్సిపల్ పరిధిలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై లింబాద్రి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ మంజుల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## హిందూమతంలోకి వచ్చేవారికి జల ప్రోక్షణంతో స్వాగతం

- తిరుపతినిఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి
- టి టి డి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

**టి మీడియా, ఫిబ్రవరి 5,తిరుమల :**
తిరుమలలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర ధార్మిక సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆస్థాన మండపంలో 3 రోజులు పాటు ఈ ధార్మిక సదస్సు జరిగింది. సదస్సులో స్వామీజీలు చేసిన సూచనలు, సలహాలపై పలు తీర్మానాలు చేశారు. సదస్సు ముగింపు తర్వాత టి టి డి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆ వివరాల్ని మీడియాకు వెల్లడించారు. మొత్తం 19 కీలక నిర్ణయాలను తీసుకున్నట్టు భూమన తెలిపారు. 62 మంది పీఠాధిపతులు ఈ సదస్సులో పాల్గొన్నారని వివరించారు. హిందూ మతంలో చేరాలనుకునేవారికి పవిత్ర జల సంప్రోక్షణ ప్రక్రియకు శ్రీకారం చుడుతున్నట్టు భూమన తెలిపారు.ఈ సదస్సుకు వచ్చిన పలువురు స్వామీజీల ఏకకంఠ అభిప్రాయాన్ని అనుసరించి%ా% వేరే మతస్థులెవరైనా హిందూమతంలోకి మారడానికి శ్రద్ధతో ఇష్టపడుతూ వస్తే%ా% వారిని పవిత్రజల ప్రోక్షణంతో స్వాగతం పలుకుతారు. ఇతర మతస్తులు స్వచ్ఛందంగా హిందూ మతాన్ని స్వీకరించేందుకు ఒక వేదికను తిరుమలలో ఏర్పాటు చేయాలని కూడా పీఠాధిపతులు సదస్సులో నిర్ణయించారు. దేశంలో మరేచోట ఇలాంటి వేదిక లేదని అన్నారు. తిరుమల తరహాలో తిరుపతిలోనూ ఆధ్యాత్మికత పుట్టిపడేలా తీర్చిదిద్దేందుకు సదస్సులో తీర్మానం చేశారు. యువకులలో ధార్మిక భావాన్ని పెంచేందుకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. ద్రవిడ వేదానికి ప్రాచుర్యం కల్పించేలా ఏర్పాట్లు చేశామని.. పాఠశాల విద్యార్థులకు హైందవ ధర్మం ఆవశ్యకత తెలిసేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సోషల్ మీడియా ద్వారా హిందూ ధార్మిక కార్యక్రమాలను ప్రచారం చేసేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. తిరుపతిని కూడా తిరుమల తరహాలో ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.





## పన్ను బకాయిల చెల్లింపులో బీజేపీయేతర రాష్ట్రాల పట్ల వివక్ష అవాస్తవం

- నిర్మలా సీతారామన్

**టీ మీడియా, ఫిబ్రవరి 5, న్యూఢిల్లీ:**
బీజేపీయేతర రాష్ట్రాలకు రావాల్సిన జీఎస్టీ బకాయిలు, పన్ను వాటాలను చెల్లించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరి చేసిన ఆరోపణలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. లోక్‌సభలో సోమవారం ఆమె మాట్లాడుతూ అధిర్ రంజన్ ఆరోపణలు రాజకీయ కోణంలో ఉన్నాయని తప్పుపట్టారు. రాష్ట్రానికో రకంగా తన ఇష్టానుసారంగా నిబంధనలను మార్చే హక్కు తనకు లేదని, ఇది తమ పార్టీ రాజకీయాలకూ విరుద్ధమని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. తనకు నిబంధనలను మార్చే బాధ్యత ఉండదని, తాను నిబంధనలను నూరు శాతం అనుసరించాల్సిందేనని పేర్కొన్నారు. పన్నుల వాటా రాష్ట్రాల మధ్య పంపిణీని ఫైనాన్స్ కమిషన్ నిర్ధేశిస్తుందని ఆమె వివరించారు. ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులను తాను అమలు చేయాల్సి ఉంటుందని అన్నారు. దీన్ని తాము ఎలాంటి భయం, పక్షపాతం లేకుండా చేపడతామని తెలిపారు. ఈ ప్రక్రియ ఇలా సాగుతుంటే కొన్ని రాష్ట్రాలు రాజకీయ రంగు పులుముతూ ఆయా రాష్ట్రాల పట్ల వివక్ష కనబరుస్తున్నామని ఆరోపిస్తున్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. తనకు ఈ రాష్ట్రం ఇష్టం లేదని వారికి చెల్లింపులు నిలిపివేయడంని ఏ ఆర్థిక మంత్రి జోక్యం చేసుకోవడం సాధ్యం కాదని అన్నారు.



## వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు గెలవాలి

- టీడీపీ అధినేత చంద్రబాబు

**టీ మీడియా,ఫిబ్రవరి 5, ఏలూరు :**
వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు గెలవాలని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం చేసే బాధ్యత తమదేనని చంద్రబాబు చెప్పారు. మాడుగులలో నిర్వహించిన 'రా.. కదలి రా' సభలో ఆయన మాట్లాడారు. బటన్ నొక్కుతున్నానని సీఎం జగన్ గొప్పలు చెబుతున్నారన్నారు. "బటన్ నొక్కుడు కాదు.. నీ బొక్కుడు సంగతేంటి?" అని ప్రశ్నించారు. ఆయన పుణ్యం వల్లే చెత్తపన్ను వచ్చిందని ఎద్దేవా చేశారు. వైసీపీని బంగాళాఖాతంలో కలపాలని చెప్పారు. సైకో పాలన అంతం చేస్తే తప్ప మనకు భవిష్యత్తు లేదని అన్నారు. విశాఖను క్రైమ్ సిటీగా, గంజాయి కేంద్రంగా మార్చేశారని విమర్శించారు. తన సొంత పత్రిక సాక్షికి జగన్ వందల కోట్లు దోచిపెట్టాడని చంద్రబాబు మండిపడ్డారు. ఏపీ పోలీసులు హైదరాబాద్ లో గంజాయి అమ్ముతూ దొరికిపోయారని అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం చేసే బాధ్యత తమదేనని చంద్రబాబు చెప్పారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని.. ఉద్యోగం వచ్చేంత వరకు నిరుద్యోగ భతి ఇస్తామని చెప్పారు. ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1,500 ఇస్తామని.. ఇంట్లో ఎంత మంది ఆడబిడ్డలు ఉంటే అందరికీ ఇస్తామని తెలిపారు. తల్లికి వందనం పేరుతో పిల్లలకు రూ.15 వేలు ఇస్తామని అన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తామని చెప్పారు. ఆడబిడ్డల కోసం ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హౌమ్ అవకాశం కల్పిస్తామని చెప్పారు. రైతును రాజుగా చేస్తామని.. ఏడాదికి రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే వచ్చి అందరికీ పెన్షన్ ఇస్తామని చెప్పారు. పేదలకు 2 సెంట్ల ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు. టిడ్కో ఇళ్లను ఉచితంగా ఇస్తామని చెప్పారు.

## దక్షిణాది రాష్ట్రాలకు ఉత్తరాది రాష్ట్రాలు రుణపడి ఉన్నాయి

- కర్నాటక సీఎం

**టీ మీడియా, ఫిబ్రవరి 5, బెంగుళూరు:**
కేంద్ర సర్కారుపై కర్నాటక సీఎం సిద్ధరామయ్య తీవ్ర ఆరోపణలు చేశారు. పన్ను చెల్లింపుల్లో దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం అన్యాయం చేస్తోందన్నారు. దీని వల్ల గడిచిన నాలుగేళ్లలో రాష్ట్రానికి సుమారు 45 వేల కోట్ల నష్టం వచ్చిందన్నారు. కన్నడ ప్రజలు చెల్లిస్తున్న పన్నులు కష్ట సమయాల్లో ఆ ప్రజలకు ఉపయోగపడడం లేదన్నారు. బదులుగా ఆ డబ్బు ఉత్తరాది రాష్ట్రాలకు వెళ్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఆదివారం తన ఎక్స్ అకౌంట్‌లో ఆయన ఓ ట్వీట్ చేశారు. కర్నాటక రాష్ట్ర సంక్షేమం కోసం న్యాయమైన రీతిలో తమకు రావాల్సిన నిధుల్ని ఇవ్వాలని ఆయన కోరారు. రాష్ట్రానికి రావాల్సిన గ్రాంట్ల విషయంలో కేంద్రం నిర్లిప్తతంగా వ్యవహరిస్తోందని, తమ రాష్ట్రానికి రావాల్సిన నిధుల్ని తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి ఏడో తేదీన కర్నాటక సీఎంతో పాటు ఎంపీలు ఢిల్లీలో ధర్నా చేపట్టనున్నారు.దక్షిణాది రాష్ట్రాల సొమ్మును ఉత్తరాది రాష్ట్రాలకు వాడుతున్నారని, ఉత్తరాది రాష్ట్రాలు తమకు రుణపడి ఉన్నట్లు సీఎం సిద్ధరామయ్య తెలిపారు. ఆ రాష్ట్రాలు ఎన్నడూ తమకు మోడల్‌గా నిలవలేవన్నారు.

